# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 1 అక్టోబర్ 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08


## ప్రజావాణి దరఖాస్తులకు సత్వర పరిష్కారం

- **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్ ) :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. బెల్లంపల్లి పట్టణం కన్నాల బస్తికి చెందిన బైరి కిరణకుమార్ తాను రిజిస్ట్రేషన్ ద్వారా కొనుగోలు చేసిన ఇంటిలో వేరొకరు తమ సామాగ్రిని పెట్టి తన ఇంటిని వారి పేరిట మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.బెల్లంపల్లి పట్టణానికి చెందిన కస్తూరి చిన్నబాబు తాను దివ్యాంగుడిని అయినందున తనకు 4 చక్రాల వాహనం మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల మండలం దొరగారిపల్లె గ్రామానికి చెందిన ముత్తె మల్లయ్య తాను కూరగాయల వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నానని, కూరగాయలను తరలించేందుకు తనకు ఆటో ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల జిల్లా చౌక ధరల దుకాణాల డీలర్ల సంక్షేమ సంఘం ప్రతినిధులు తమ రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మత్స్య పారిశ్రామిక సహకారసంఘం ప్రతినిధులు తమ దరఖాస్తులో దండేపల్లి మండలంలోని చింతలచెరువు, అయ్యవారికుంట, నల్లకుంట చెరువుల భూముల కబ్జాలకు పాల్పడుతున్నారని, ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కోటపల్లి మండలం నక్కలపల్లి గ్రామానికి చెందిన చల్ల సత్తయ్య తనకు గ్రామ శివారులో ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ భూమిని కొందరు అక్రమంగా తమ పేరిటపట్టా మార్చుకొని రుణమాఫీ పొందుతున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం ఆకెనపల్లి గ్రామానికి చెందిన యాదనవేని పర్వతాలు తన తండ్రి పేరిట గ్రామ శివారులో గల భూమిని ఆయన మరణానంతరం తనకు తెలియకుండా తన తల్లి, తమ్ముడు విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారని, ఇట్టి భూమిలో ఎలాంటి అనుమతులు ఇవ్వకుండా నిలుపుదల చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన ఎల్తపు శంకరయ్య తనకు గ్రామ శివారులో ఉన్న భూమి విస్తీర్ణం పట్టా పాస్ పుస్తకంలో తప్పుగా నమోదు అయిందని, ఈ పొరపాటును సవరించి నూతన పాసుపుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామానికి చెందిన పెరుగు శ్రీనివాస్ తనకు కులం, ఆదాయం ధ్రువపత్రాలు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాసిపేట మండలం ముత్యంపల్లి గ్రామానికి చెందిన కనుకుంట్ల శంకరయ్య తనకు చెందిన మామిడి, టేకు చెట్లు కోమటిచేను చెరువు ముంపులో పోయాయని తనకు నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.తాండూర్ మండల కేంద్రానికి చెందిన దుర్గం బాపు తనకు చెందిన భూమికి సంబంధించి రుణమాఫీ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాసిపేట మండలం ముత్యంపల్లి గ్రామానికి చెందిన జగన్నాథం తిరుపతి గ్రామ శివారులోని తనభూమికి హద్దులు నిర్ధారించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మున్సిపాలిటీలోని అభినవ కాలనీ వాసులు తమ అనుమతి లేకుండా నిర్మించిన సెల్ టవర్ తొలగించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

- **ముందస్తు అనుమతి లేకుండా సభలు, ర్యాలీలు నిషేధం!**



**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 30(నినాదం న్యూస్) :** అక్టోబర్ నెల 1 వ తేదీ నుంచి 31 వరకు కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ 30నిబంధనలు వర్తిస్తాయని , ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలుతీసుకుంటామని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు సోమవారం రోజున తెలిపారు. శాంతిభద్రతల దృష్ట్యా, జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణ పరిస్థితులను మరింత సవ్యంగా కొనసాగించడానికి అక్టోబర్ నెల నెల 1 వ తేదీ నుండి 31 వ తేది వరకు జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని,. ఈ మేరకు సోమవారం నాడు జిల్లా పోలీసు కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ వివరాలు వెల్లడించారు. 30 పోలీస్ యాక్ట్-1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి లేదా ఆపైపోలీస్ ఉన్నతాధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఏలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, తదితర ప్రజలు గుమికూడి ఉండేవిధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారునిషేధిత ఆయుధాలు, దురుద్దేశంతో నేరాలకు ఉసి కోలిపే ఎటువంటి ఆయుధాలు కల్గిఉండరాదని తెలిపారు. ప్రజా జనజీవనానికి ఇబ్బంది, చిరాకు కల్గించేందుకు దారితీసే ఇబ్బందికర ప్రజా సమావేశాలు, జన సమూహం అలాంటివి పూర్తిగా నిషేధం అన్నారుచట్టపరమైన జారీచేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం శిక్షార్హులు అవుతారని సూచించారు. నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా అందరూ పాటించాలన్నారు. ఏలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకోవాలని సూచించారు. 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున ఎటువంటి అనుమతులు లేని ర్యాలీలు నిర్వహించిన వారిపై కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నేర ప్రవృత్తిని వీడి స్వేచ్ఛాయుత జీవితాలను గడపాలి : ఏసీపీ ఎ.రవికుమార్



**బెల్లంపల్లి సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్) :** రౌడీ షీటర్లు తమ నేర ప్రవృత్తిని వీడి స్వేచ్ఛాయుత జీవితాలను గడపాలని బెల్లంపల్లి ఎసిపి ఎ రవికుమార్ సూచించారు. మందమర్రి సర్కిల్ పరిధిలోని పలువురు రౌడీషీటర్ లకు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్,మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్ ల సూచనల మేరకు ఎసిపి కౌన్సిలింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నేరాలకు దూరంగా ఉంటు,మంచి ప్రవర్తన కలిగి ఉండే వారిపై అధికారుల సూచనల ప్రకారం రౌడీషీట్ లు తొలగిస్తామని తెలిపారు.భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మారాలని వారికి సూచించారు.గతంలో నేరాలకు పాల్పడిన వారు నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొనసాగాలని,అంతే హుందాగా జీవించాలని కోరారు.నేరస్తులు తమ తొందరపాటులో నేరాలు చేసినా వారి కుటుంబ సభ్యులు సమాజంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.రౌడీషీటర్లు తమ పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని జీవితంలో మారాలని,రౌడీషీటర్ అనే పదం తమ బిడ్డల భవిష్యత్‌ను కూడా నాశనం చేస్తుందన్నారు.డాక్టర్ లు పిల్లలు డాక్టర్ లు అవుతున్నారని,పోలీస్ అధికారుల పిల్లలు పోలీస్ అధికారులు అవుతున్నారని,ఇదే మాదిరిగా రౌడీ షీటర్స్ పిల్లలు తమ తల్లిదండ్రులను అనుసరిస్తే నేరస్తులుగా తయారవుతారని పేర్కొన్నారు.నేరప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని,ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు.రౌడీ షీటర్ ఉన్న ప్రతీ ఒక్కరిపై పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు.చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.రౌడీ షీట్ రికార్డ్‌లో వారు చేసే మంచి పనులు కూడా నమోదు చేస్తామన్నారు.పూర్తిగా మారితే రౌడీ షీట్ తొలగించేందుకు కూడా అవకాశం ఉందని చెప్పారు.తమ గతాన్ని మరిచిపోయి మారిన మనసుతో ముందడుగు వేయాలని ఎసిపి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి,ఎస్ఐలు రాజశేఖర్,ప్రవీణ్ కుమార్,రాజశేఖర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలి

**కార్పొరేటర్ శ్రావణ్ కుమార్**



**అల్వాల్, సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్) :** స్వచ్ఛత కోసము తమ వంతుగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్పొరేటర్ శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు.మల్కాజ్గిరి మున్సిపల్ ఆఫీస్ లో నూతన చెత్త ఎత్తివేత ట్రై సైకిల్స్ ను సిబ్బందికి కార్పొరేటర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీచైతన్య మహిళా కాలేజీలో ఆకస్మిక తనిఖీలు

- **కమిషన్ చైర్మన్ నేరళ్ల శారద**





**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 30 (నినాదం) :** ప్రతినిధి మాదాపూర్ లోని శ్రీచైతన్య మహిళా కాలేజీలో ఆకస్మిక తనిఖీలు చేసిన తెలంగాణ మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద గత కొన్ని రోజులుగా శ్రీచైతన్య మహిళా కాలేజీలో జరుగుతున్న విద్యార్థినిలకు సంబంధించిన సమస్యలు పలు మీడియాలో రావడం తన దృష్టికి వచ్చిన నేపథ్యంలో సీరియస్ గా తీసుకున్న కమిషన్ చైర్మన్ నేరళ్ల శారద మాదాపూర్ లోని శ్రీచైతన్య కాలేజీలో ఆకస్మిక తనిఖీలు చేశారు, కాలేజీ ప్రాంగణంలోనూ విద్యార్థినిల హాస్టళ్లు మెస్ లను తనిఖీ చేసి నాసిరకమైన ఫుడ్ మరియు హాస్టల్ లలో సౌకర్యాలు సరిగా లేవని గుర్తించి కాలేజీ నిర్వాహకులపై సీరియస్ అయ్యారు, అదే విధంగా అక్కడి విద్యార్థులతో కాసేపు మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. శ్రీచైతన్య యాజమాన్యానికి సమన్లు పంపిన మహిళా కమిషన్. పిల్లల భద్రత పైన రాజీపడే ఎవ్వర్ని ఉపేక్షించేది లేదు అని ఈ సందర్భంగా తెలియచేశారు.

# స్వచ్ఛత హి సేవా కార్యక్రమం



**అల్వాల్, సెప్టెంబర్ 30( నినాదం న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛత సేవ లో భాగంగా అల్వాల్ మున్సిపల్ సర్కిల్ అధికారులు పరిసర ప్రాంతాల చెత్త చెదారం లేకుండా శుభ్రపరచి, పరిశుభ్రత పై అవగాహన పెంపొందించటం పరిశు భ్రత కాపాడుట పై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. తదనంతరం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ నరసింహ రెడ్డి, సూపర్డెంట్ స్వామి, ఏ ఏం హెచ్ వో రజని, శానిటేషన్ సూపర్వైజర్ ప్రభాకర్, ఆర్టికల్చర్ అధికారిని ప్రవీణ ,ఎస్ ఎఫ్ ఏ వెంకటేష్, చిత్తారి. నాయకులు సురేందర్ రెడ్డి, మల్లికార్జున్ గౌడ్, తూప్రాన్ లక్ష్మణ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి మొక్కలను పెంచుతున్న వ్యక్తి అరెస్టు



**బెల్లంపల్లి సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ఇంట్లో గంజా యి మొక్కలు పెంచుతున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు తాండూరు ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు.రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం శ్రీనివాస్,మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్ ల ఉత్తర్వుల మేరకు బెల్లంపల్లి ఎసిపి రవికుమార్,తాండూరు సిఐ కుమారస్వామి ఆదేశానుసారం తాండూరు మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన కామెర దుర్గయ్య తన ఇంట్లో గంజాయి మొక్కలను పెంచుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తమ సిబ్బందితో వెళ్లి తనిఖీలు చేయగా అతని ఇంటి వెనకాల పెరటిలో 8గంజాయి మొక్కలు లభ్యమయ్యాయని,ఆ మొక్కలను స్వాధీనం చేసుకొని ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా గంజాయి అమ్ముతున్నట్లు,పెంచుతున్నట్లు తెలిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని,అదేవిధంగా ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్న వెంటనే 8712656575 సెల్ నెంబర్ కి సమాచారం అందించాలన్నారు.గంజాయి సేవించే వారిపై,గంజాయి పెంచే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఘనంగా పోషక మాస వేడుకలు



**చింతపల్లి, సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్) :** మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో పోషక మాస వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి ఉపాధ్యాయురాలు రమణ మాట్లాడుతూ చిన్నారుల తల్లులు తమ పిల్లలకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో హెల్పర్ లక్ష్మమ్మ, పాఠశాల ఉపాధ్యాయురాలు హిమబిందు, తల్లులు, మణెమ్మ,కవిత, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆత్మ రక్షణ కోసం కరాటే నేర్చుకోండి

- **కరాటే తో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది**
- **న్యూ కాకతీయ ప్రిన్సిపల్ లచ్చయ్య**



**జమ్మికుంట, సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ పట్టణంలోని న్యూ కాకతీయ పాఠశాలలో ఆదివారం గ్లోబల్ శోటా కాన్ కరాటే డో ఇండియా కరీంనగర్ జిల్లా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎండి జలీల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కరాటే గ్రేడింగ్ బెల్ట్ టెస్ట్ లో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు గ్లోబల్ శోటో కాన్ కరాటే డో ఇండియా వ్యవస్థాపక అధ్యక్షులు హన్సి పొన్నం వెంకటేశం పర్యవేక్షణలో టెస్టులకు సంబంధించిన విన్యాసాలు జరగగా గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఎల్లో, అరేంజ్, గ్రీన్, బ్లూ బెల్టులను, సర్టిఫికెట్లను అతిథుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ కరాటే మాస్టర్ జలీల్ గత కొంతకాలంగా ఆత్మవిశ్వాసాన్ని విద్యార్థిని, విద్యార్థులకు పెంపొందించడానికి, చదువుతోపాటు క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవాటు చేసుకునే విధంగా విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తూ జిల్లా రాష్ట్ర జాతీయ పోటీలలో విద్యార్థులుగా తయారు చేస్తున్న మాస్టర్ ని అభినందించారు. విద్యార్థినీ విద్యార్థులు ఎలాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే దశలో పయనించాలని స్మార్ట్ ఫోన్ అనే మహమ్మారి కి అలవాటు అయి సమయాన్ని వృధా చేసుకోవద్దని పిలుపునిచ్చారు. నిరుపేదలైనటువంటి తల్లిదండ్రుల కలలను సాకారం అయ్యే విధంగా సత్ప్రవర్తనలో కూడిన చదువును చదివి పేదరికాన్ని నిర్మూలించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్లోబల్ శోటా కాన్ కరాటే డో ఇండియా అసోసియేషన్ కరీంనగర్ జిల్లా గౌరవ అధ్యక్షులు అంబాల ప్రభాకర్ ప్రభు హుజురాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ గందె రాధిక, టౌన్ ఎస్సై మహమ్మద్ యూనిస్ అలీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల / కళాశాల ప్రిన్సిపల్ లచ్చయ్య, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్, ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, ముస్పై వ వార్డు కౌన్సిలర్ తోట రాజేంద్రప్రసాద్, మైనార్టీ నాయకులు మహమ్మద్ సలీం, ఏఎంసి మాజీ డైరెక్టర్ ఖాలిద్. హుస్సేన్. ఎం.గోపాల్ రావు, వెంగళరావు న్యూ కాకతీయ స్కూల్ ప్రిన్సిపల్ బి రాజ్ కుమార్, పాత్రికేయులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేసిన నలుగురు టిప్పర్ యజమానులపై కేసు నమోదు


7

- **అక్రమంగా ఇసుకను నిలువ చేస్తే కఠిన చర్యలు తప్పవు**
- **జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి**



జమ్మికుంట, సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్) : జమ్మికుంట మండలం శంబుని పల్లి గ్రామ శివారులో అక్రమంగా టిప్పర్ల ద్వారా ఇసుక రవాణా చేస్తున్న నలుగురు డ్రైవర్లు, ఓనర్ల పై కేసు నమోదు చేసినట్లు పట్టణ సిఐ వరగంటి రవి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం, ఈనెల 26వ తేదీన ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మానేరు పరివాహక ప్రాంతం నుండి టిప్పర్ల ద్వారా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్ డ్రైవర్లు జమ్మికుంట పట్టణ ఎస్ఐ జే ఆరోగ్యం ను చూసి పారిపోగా ఆదివారం వావిలాల గ్రామ శివారులో గల పోచమ్మ గుడి దగ్గర అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అదుపులోకి తీసుకున్న డ్రైవర్లు, ఓనర్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రామంచ కిషన్ గ్రామం అనంత సాగర్ కందుకూరి సాయి కృష్ణ ఎల్కతుర్తి,గంగారపు రాజేందర్ అనంత సాగర్, ఎం కుమారస్వామి పర్వతగిరి,నిమ్మల రాజగోపాల్ రావు దుభ్యాల గ్రామస్తుడు నైనరీ (దుబ్బ) రమేష్ గ్రామం శంభునిపల్లి, చింతల మహేందర్ శంబునిపల్లి అనే ఏడుగురు వ్యక్తుల పై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. అనంతరం సిఐ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్లు ఎవరికైనా తెలిస్తే వెంటనే జమ్మికుంట పోలీసులకు కానీ ఉన్నతాధికార్ల కు సమాచారం అందించాలని సిఐ తెలిపారు.

## వీధి దీపాలు వెలగక అవస్థలు



**కోదాడ (చిలుకూరు), సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్):** గత కొన్ని రోజులుగా వీధి దీపాలు వెలగక అవస్థలు పడుతున్నా మని, అధికారులకు పలుమార్లు విన్నవించుకున్న పట్టించుకోవ డంలేదని చిలుకూరు మండలం రామాపురం గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నిదానపు సోమయ్య మాట్లాడుతూ... గ్రామం మొత్తం వీధి దీపాలు వేసిన సంబంధిత అధికారులు, గ్రామంలోని బేడ బుడగ జంగాల కాలనీ మాత్రం పట్టించుకోవటం లేదని ఆరోపించారు. ఇదే విషయమై స్థానిక కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

# మున్సిపల్ డీఈగా సాయికిరణ్ నియామకం

8



**బెల్లంపల్లి సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపల్ డిఈ గా బండారి సాయి కిరణ్ ను నియమించినట్లు ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ మేరకు సోమవారం ఆయన బెల్లంపల్లి మున్సిపల్ డిఈ గా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా చైర్ పర్సన్ జక్కుల శ్వేత,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు లను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.మున్సిపల్ ప్రజలకు సత్వర సేవలు అందించడానికి అన్ని వర్గాల ప్రజలు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎఈ సందీప్,టిఓ ఆశ్రీత్,కౌన్సిలర్ సురేష్,నాయకులు నెల్లి రమేష్ పాల్గొన్నారు.

# కార్మికులకు పీపీఈ కిట్లు అందజేత

**- నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చివరి రోజు స్వచ్ఛతా హీ సేవా**
**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్‌తో కలిసి పరిశుభ్రత పనులలో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**



**కరీంనగర్, సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్)**
ఎన్నికల వరకే రాజకీయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేస్తేనే అభివృద్ధి సాధ్యమని కేంద్రం హెూం శాఖ సహాయ మంతి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ ఆద్వర్యంలో చివరి రోజు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం జరిగింది. సోమవారం 35వ డివిజన్ పరిదిలో గల సప్తగిరి కాలనీ వేహికిల్ షెడ్డు వద్ద మేయర్ యాదగిరి సునీల్ రావు, కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ అద్యక్షతన జరిగిన కార్యక్రమానికి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మేయర్ యాదగిరి సునీల్ రావు, కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్, పాలకవర్గ సభ్యులతో కలిసి బండి సంజయ్ స్వచ్ఛతా హీ సేవాలో చీపురు పట్టి రోడ్లు ఊడ్చి, చెత్తను ఎత్తి పరిశుభ్రత పనులు చేశారు. అనంతరం మేయర్ యాదగిరి సునీల్ రావు, కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్, కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి మొక్కలు నాటారు. అనంతరం వేహికిల్ షెడ్డులో నూతన స్వీపింగ్ యంత్రాలు, చెత్త సేకరణ టాక్టర్లను ప్రారంభం చేశారు. సమావేశంలో పాల్గొని పారిశుధ్య కార్మికులకు హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు, పీపీఈ కిట్లను అందజేశారు. అనంతరం కార్మికులు, సిబ్బందితో కలిసి స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు. ఈ సంధర్భంగా ముఖ్య అతిథి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ, మనుషుల మనసు బాగుంటేనే మంచి ఆలోచనలు వస్తాయని సమాజానికి మంచి జరుగుతుందని అన్నారు. మనస్సులో మలినాన్ని శుభ్రం చేస్కుంటేనే మానవ సేవే మాధవ సేవ అన్న గాంధీ మాటకు సార్ధకత లబిస్తుందన్నారు. స్వచ్ఛతను ప్రతి ఒక్కరు జీవన విధానంగా మార్చుకోవాలన్నారు. పరిశుభ్రతలో నగరపాలక సంస్థ పారిశుధ్య కార్మికుల కృషి మరువలేమన్నారు. కార్మికుల కృషి వల్లే జాతీయ స్థాయిలో మంచి పేరు వచ్చిందని గుర్తు చేశారు. స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్‌కు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహాకారం అందిస్తుందని ఇప్పటికే స్మార్ట్ సిటీ మిషన్ నిధులను మంజూరు చేసిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడ మ్యాచింగ్ గ్రాట్స్ నిధులను విడుదల చేసి అభివృద్ధికి సహాకరించాలని కోరారు. ఎన్నికల వరకే రాజకీయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేస్తేనే అభివృద్ధి సాధ్యమౌతుందని తెలిపారు. రాజకీయాలు చేస్తే... నష్టపోయేది ఓట్లు వేసి గెలిపించిన ప్రజలే అన్నారు. ఒక మంచి సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ స్వచ్ఛభారత్ మిషన్‌ను ప్రారంభం చేసి 10 సంవత్సరాలు అయిందని గుర్తు చేశారు. మన ఇంటితో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే సమాజం బాగుంటుందని మహాత్మాగాంధీ ఆలోచన అన్నారు. మహాత్మాగాంధీ ఆలోచనలకు ఆశయాలకు ప్రతిరూపంగా నరేంద్ర మోడీ స్వచ్ఛ భారత్ పేరుతో కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. మోడీ శ్రీకార చుట్టిన ఈ కార్యక్రమం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా స్ఫూర్తి దాయకంగా నిలిచిందన్నారు. ప్రపంచ దేశాలు స్వచ్ఛ భారత్‌పై చర్చ పెట్టి వారి దేశాల్లో కూడ స్వచ్ఛత కార్యక్రమాలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, బుచ్చిరెడ్డి, దిండిగాల మహేష్, బండ సుమ రమణ, జితేంధర్, కాసర్ల ఆనంద్, కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్, అసిస్టెంట్ కమీషనర్ వేణుమాధవ్, పారిశుధ్య అధికారులు కార్మికులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఏఈ కావ్య బదిలీ

**పినపాక ( సెప్టెంబర్ 30) నినాదం న్యూస్**



పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం విద్యుత్ సబ్‌స్టేషన్ ఏఈ కావ్య బదిలీ అయ్యారు. సుమారు గత రెండు సంవత్సరాలుగా పినపాక మండల విద్యుత్ శాఖ అధికారిగా పనిచేసి బదిలీ మీద ఖమ్మం వెళ్తున్నట్లుగా ఆమె సోమవారం తెలిపారు. తనను ఎంతగానో ఆదరించి, ప్రతి పనిలో సహకరించిన విద్యుత్ సిబ్బందికి , మండల ప్రజలకు,మండల అధికారులకు, మీడియా ప్రతినిధులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జానంపేటలో కొనసాగుతున్న రహదారి ఆక్రమిత విస్తరణ పనులు




**పినపాక ( సెప్టెంబర్ 28) నినాదం న్యూస్**
ప్రమాదాల నివారణకు ఎంపీడీవో, ఎంపీవో ఆదేశాలతో రహదారి ఆక్రమిత విస్తరణ పనులు చేపట్టామని జానంపేట సెక్రటరీ రహీం తెలియజేశారు. ఆదివారం సైతం ఆయన ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విధులకు హాజరై రహదారి ఆక్రమిత విస్తరణ పనులను చేపట్టారు. జానంపేటలో రహదారి ఇరుకుగా ఉండడంలో గతంలో అనేక ప్రమాదాలు జరిగాయని దాని నివారణ లక్ష్యంగా అలాగే వాహనదారులకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఈ పనులు చేస్తున్నట్లుగా తెలిపారు. ప్రజలు సైతం స్వచ్ఛందంగా సహకరిస్తున్నట్లు సెక్రటరీ తెలిపారు. పరిసరాల పరిశుభ్రత పై సైతం ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. రహదారిపై చెత్త వేయకుండా పంచాయతీ ట్రాక్టర్ వచ్చినప్పుడు అందజేయాలని కోరారు. రహదారి ఇరువైపులా చెత్త మొక్కలు తొలగిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పారమిత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబురాలు



**కరీంనగర్, సెప్టెంబర్ 30(నినాదం న్యూస్)**
స్థానిక అల్గునూరులోని పారమిత వరల్డ్ స్కూల్‌లో బతుకమ్మ ఉత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలను పారమిత పాఠశాలల డైరెక్టర్ వియుఎం.ప్రసాద్ ప్రారంభించారు. పారమిత వరల్డ్ స్కూల్ విద్యార్థులు తెలంగాణ సంస్కృతి పండుగైన బతుకమ్మ సంప్రదాయాలకు అద్దం పట్టేలా స్వయంగా వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి వివిధ రకాల పాటలతో నృత్యాలు చేస్తూ అమ్మవారిని కొలిచిన వైనం అందరిని ఆకట్టుకున్నది. ఈ సందర్భంగా పాఠశాలల డైరెక్టర్ ప్రసూన ప్రసాద రావు మాట్లాడుతూ భగవంతునికి పుష్పాలతో పూజ చేయడం సహజం కాని మన తెలంగాణలో భగవంతుని పూజకు సమర్పించే పుష్పాలకుపూజ చేయడం గొప్పనైన ఆచారం అన్నారు. వివధ రకాల పూలను ఒక దగ్గర చేర్చి అందులో గౌరమ్మను పసుపుతో ఉంచి పూజించే విధానం చాలా గొప్పదన్నారు. విద్యార్థులకు బతుకమ్మపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల చైర్మన్ డా.ఇ. ప్రసాద రావు తెలంగాణా ఆడపడుచులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పారమిత పాఠశాలల అధినేత డా. ఇ. ప్రసాద రావు, పాఠశాలల డైరెక్టర్లు, ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వి.యు.ఎం.ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీకర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

**- సభ్యత్వ నమోదుకు ఉత్సాహంగా సహకరిస్తున్న మహిళలు**
**- పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్**



**జమ్మికుంట, సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్)**
ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ పిలుపుమేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి ఆదేశాలతో హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ సారధ్యంలో జమ్మికుంట పట్టణంలోని 30 వార్డులలో మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గత కొద్ది రోజులుగా నిర్వహిస్తున్నామని జమ్మికుంట పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలోని 30 వార్డుల్లో మహిళా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగంగా నిర్వహించడం జరుగుతుందని మా సభ్యత్వ నమోదు కార్యక్రమానికి మహిళల నుండి విశేష స్పందన లభిస్తుందని ఆమె అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మహిళలు స్వచ్ఛందంగా పాల్గొని సభ్యత్వం తీసుకుంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం దానితో మహిళలకు కాంగ్రెస్ పార్టీపై పూర్తి విశ్వాసం నెలకొందని ఆమె అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే రోజుల్లో కూడా కాంగ్రెస్ పార్టీ మహిళలకు అన్ని రంగాల్లో పెద్ద పీట వేస్తుందని ఆమె తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో తనను ప్రోత్సహిస్తూ తన వెంట నడుస్తున్న మహిళలందరికీ ఆమె ప్రత్యేక శు భాకాంక్షలు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని సభ్యత్వాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆమె తెలిపారు. పలు వార్డుల మహిళలు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాన్ ఓనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా బండి మల్లయ్య యాదవ్



**కరీంనగర్, సెప్టెంబర్ 30(నినాదం న్యూస్)**
కరీంనగర్ జిల్లా వ్యాన్ ఓనర్స్ అసోసియేషన్ నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సోమవారం రోజున కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండిసంజయ్ కుమార్‌ను బొకేతో నూతన పాలక వర్గం సభ్యులు కలవడం జరిగినది. మంత్రి మాట్లాడుతూ, సీసీ కెమెరాలతో పాటున్న సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, రాబోయే రోజుల్లో ఇంకా అభివృద్ధి కొరకు సహకరిస్తానని ఇప్పటికే సీసీ కెమెరాలతో పాటు కూడా ఏపించడం జరుగుతుందని, ఆరోగ్యపరంగా హెల్త్ ఇన్సూరెన్స్ కూడా చేపిస్తానని మాట ఇవ్వడం జరిగింది.ఇటువంటి సమస్యలైనా పరిష్కరిస్తానని హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలుపుతూ నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షులుగా బండి మల్లయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శిగా సిద్ధి సంపత్, క్యాషియర్‌గా గొడుగు అంజయ్య, ఉపాధ్యక్షులుగా బండారుపల్లి సంపత్ గౌడ్, పంగ మహేందర్, పంగ కుమారస్వామి, సహాయ కార్యదర్శులుగా మారాజు కనకరాజు రేవన సిద్ధప్ప, పత్యం, కుమారస్వామి ఎన్నికైనారు.

# కూరగాయల విక్రయదారులు మార్కెట్లోనే విక్రయించాలి



**బెల్లంపల్లి సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్)**

బెల్లంపల్లి పట్టణంలోని నూతన కూరగాయల మార్కెట్ భవనంలోనే కూరగాయల విక్రయిదారులు కూరగాయలు విక్రయించాలని బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావులు సూచించారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ల ఆదేశాల మేరకు మున్సిపల్ కార్యాలయంలో డిపాజిట్ కట్టిన 78 మందికి చైర్ పర్సన్,కమిషనర్ స్థానిక కౌన్సిలర్,మున్సిపల్ సిబ్బంది ఆద్వర్యంలో అలాట్ మెంట్ కొరకు 78మందికి లక్కీ డ్రా తీసినట్లు తెలిపారు. ఈ మేరకు లబ్దిదారుల జాబితా మార్కెట్ నోటీస్ బోర్డులో అతికించనున్నట్లు తెలిపారు. లబ్దిదారులు తమ పేర్లను సరిచూసుకొని అక్టోబర్1నుండి మార్కెట్ లోపల వారికి కేటాయించిన వారి వారి స్థానాలలో కూరగాయలు విక్రయించాలని, ఎవరు కూడా బయట కూరగాయాలు అమ్మరాదని, ఒక వేల అలా బయట అమ్మినట్లయితే అలాంటి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పెద్దపల్లి ఎంపి, బెల్లంపల్లి ఎమ్మెల్యే, మంచిర్యాల జిల్లా కలెక్టర్ల ఆద్వర్యంలో మార్కెట్‌ను ప్రారంభించుకున్నామని ఆగస్టు15న 156మంది వ్యాపారస్తులుకు108స్టాల్‌లకు లక్కీ డ్రా తీసినట్లు తెలిపారు. కానీ ఇంకా కొంతమంది అలాట్ మెంట్ చేసుకోలేదని 108 మంది లబ్దిదారులలో 78మంది మాత్రమే10వేల రూపాయలు డిపాజిట్ చేసారని, మార్కెట్ ప్రారంభోత్సవం అయిన తరువాత కూడా వారు మార్కెట్ బయట కూరగాయలు అమ్ముకుంటున్నారని, ఎమ్మెల్యే,కలెక్టర్ల ఆదేశాల మేరకు మున్సిపల్ కార్యాలయంలో డిపాజిట్ కట్టిన 78మందికి ఇక్కడ దుకాణాలు కేటాయించినట్లు తెలిపారు. ఆర్ఓ ప్రవీణ్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ కులముల విద్యార్థులు ఉపకార వేతనాల కొరకు దరఖాస్తు సమర్పించాలి

**- జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్ రెడ్డి**

**మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్ )**

2024-25 సంవత్సరానికి గాను షెడ్యూల్డ్ కులముల విద్యార్థులు నూతన మార్గదర్శకాల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు ప్రక్రియ 3 దశలలో ఉంటుందని, డెమో అథెంటికేషన్, బయోమెట్రిక్ అథెంటికేషన్, రిజిస్ట్రేషన్ దశలు ఉంటాయని, మొదటి దశలో ఈ-పాస్ వెబ్సైట్లో నూతన / రెన్యువల్ రిజిస్ట్రేషన్ భాగంగా తన ఆధార్ కార్డు నంబర్ ను సమర్పించి ఎస్.ఎస్.సి. వివరాలతో సరి చేసుకోవలసి ఉంటుందని, వివరాలు సరి అయిన తరువాత తదుపరి దశలో బయోమెట్రిక్ అథెంటికేషన్ చేయాలని, ఒక వేళ వివరాలు సరికానట్లయితే సంబంధిత విద్యార్థి తన ఆధార్ వివరాలను మీ-సేవ కేంద్రంలో అప్డేట్ చేయవలసి ఉంటుందని తెలిపారు. 3వ దశలో గతంలో మాదిరిగా సంబంధిత ధృవపత్రాలను అప్లోడ్ చేసి ఉపకారవేతన వివరాలు పూర్తిగా నింపి దరఖాస్తును సమర్పించాలని, ఒకవేళ ఆధార్ సీడ్ కానట్లయితే వెంటనే సంబంధిత బ్యాంక్‌లో సంప్రదించాలని తెలిపారు. 3 దశలలో దరఖాస్తు ప్రక్రియ పూర్తి అయిన తరువాత సదరు దరఖాస్తు తదుపరి ప్రక్రియ కొరకు సంబంధిత కళాశాల ప్రిన్సిపల్ కు సమర్పించవలసి ఉంటుందని తెలిపారు. కళాశాలల యాజమాన్యాలు షెడ్యూల్డ్ కులముల విద్యార్థులకు తగు సూచనలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, ఇతర వివరాలకు జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని ఎఫ్-3లో గల జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

# నేడు వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 30(నినాదం)**

పెద్దపల్లి కలెక్టరేట్లో మంగళవారం ఉదయం 10:30 గంటలకు అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వయోవృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## వివేకానంద పాఠశాలలో

# ఘనంగా బతుకమ్మ సంబరాలు









**చేవెళ్ల సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్):**

చేవెళ్ళ మండల పరిధిలోని వివేకానంద ఇంటర్నేషనల్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఆవరణంలో బతుకమ్మ ఆట పాటలుతో సంబరాల విద్యార్థులతో ఉపాధ్యాయులు చేపట్టారు. ముగిసిన తర్వాత అక్కడి నుండి వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో ఉన్న పుష్కరిణిలో విద్యార్థులు బతుకమ్మలు విడిచి పెట్టారు. పాఠశాల మేనేజర్ రాచర్ల నరేష్,ప్రిన్సిపల్ ప్రియాన్ని మాట్లాడుతూ బతుకమ్మ అంటేనే ప్రకృతిలోని పండుగ పూలనే పూజించే పండుగా బతుకమ్మ పండుగ తెలంగాణలో పుట్టిన పండుగా తెలంగాణ మహిళలు తొమ్మిది రోజులు జరుపునే పండుగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మ పండుగను ప్రత్యేక గుర్తింపు లభించింది. తెలంగాణ సంప్రదాయాలు నేటితరానికి తెలియజేసిన తెలంగాణ ప్రజలకే అవసరం ఎంతైనా ఉందని అని అన్నారు. ఈ కార్యక్రమంలోని మేనేజ్మెంట్ కొరదల నరేష్, కె.వి లావణ్య, మౌనిక, వైస్ ప్రిన్సిపల్ బి వేణు కుమార్, ఉపాధ్యాయులు శశికళ, భార్గవి, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి, అక్షిత, లేఖ, అపర్ణ, మాధవి, భవాని, పురుషోత్తం, శ్రీకాంత్,శ్రీనివాస్, లక్ష్మీకాంత్,తదితరులు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కుంటలు కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లేశం గౌడ్**

**కొల్చారం సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్)**

మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో పలుకుంటలు కబ్జా చేసిన ఓ నాయకునిపై చర్యలు తీసుకోవాలని పలువురు రాంపూర్ గ్రామస్తులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేశంతో కలిసి సోమవారం ప్రజావాణిలో తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ రాంపూర్ పరిధిలోని కప్పల కుంట, తేనెల కుంటలు కబ్జాకు గురయ్యాయని, సుమారు 10 ఎకరాల భూమి అన్యాక్రాంతమైందని ఆరోపించారు. అదేవిధంగా గతంలో ప్రభుత్వ భూమిగా బోర్డు పాతిన మరో ఎనిమిది ఎకరాల ప్రభుత్వ భూమిని గ్రామానికి చెందిన నాయకుడు మాజీ సర్పంచ్ కబ్జా చేశారని గ్రామస్తులు తెలిపారు



అన్నారు. ఓవైపు కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రాను పటిష్ఠం చేసి పట్టణాలు, జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాలు, గ్రామాలలో సైతం ప్రభుత్వ భూములను ప్రైవేటు చెర నుండి విడిపించాలని ప్రయత్నం చేస్తుందన్నారు. చెరువు, కుంటలు, ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లలోని భూములను గుర్తించి కబ్జా కూరల నుండి విడిపించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరారు. రాంపూర్ గ్రామంలో సర్వే నిర్వహించి కబ్జాకు గురైన కుంటలను స్వాధీనం చేసుకోవాలని తహసిల్దార్ గబ్బర్ మియాను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లేశం గౌడ్ తో పాటు గ్రామస్తులు నెల్లి రాజు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# మౌంటైనర్ తిరుపతిరెడ్డిని అభినందించిన భీమ్ భరత్

**చేవెళ్ల, సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్):**

ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన ఎల్లకొండ వాసి తిరుపతిరెడ్డికి మౌంటైనర్ సర్టిఫికెట్ వచ్చిన సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జి పామేనా భీమ్ భరత్ అభినందించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తిరుపతి రెడ్డికి ఎలాంటి న్యాయం జరగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో తిరుపతి రెడ్డిని ప్రభుత్వం గుర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్, చేవెళ్ల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భానూరి ఉపేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయికుమార్, అంజి యాదవ్, గొల్ల గూడ ఆంజనేయులు, బాకారం మాజీ సర్పంచ్ వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# దశదిన కర్మలకు ఆర్థిక సహాయం



**పినపాక (సెప్టెంబర్ 30) నినాదం న్యూస్**

పినపాక మండలం తోగ్గూడెం పంచాయతీ గోపాలరావుపేట గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బుసి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామంలో కొద్దీ రోజుల క్రితం అనారోగ్యంతో భాద పడుతు మరణించిన గంప మంగమ్మ కుటుంబానికి దశ దిన కర్మలకు రూ.3500 ఆర్థిక సహాయం, 50 కేజీల బియ్యంను సోమవారం అందజేశారు. కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఊడుగుల రామచంద్రు,సూర నరసింహారావు కునరపు రాము గంగరబోయిన కృష్ణ అంకతి సిద్దయ్య. డాక్టర్ రాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొంకెని సాంబశివరావు. ఊడుగుల గౌరయ్య పాల్గొన్నారు.

# ఘనంగా దళితరత్న రాజేష్ పుట్టినరోజు వేడుకలు



బెల్లంపల్లి సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్) : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణానికి చెందిన దళిత ముద్దుబిడ్డ,దళిత రత్న కుంబాల రాజేష్ పుట్టినరోజు వేడుకలు స్థానిక ఎస్సి కమ్యూనిటీ హాల్ లో సోమవారం తెలంగాణ మాలమహానాడు పట్టణ కమిటీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు దళితుల హక్కుల సాధనకై జిల్లాలో తెలంగాణ మాల మహానాడు సంఘం బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తు ప్రతి ఒక్కరిని చైతన్యవంతులుగా తయారు చేస్తున్న ఆయన సేవలు అభినందనీయమని అన్నారు. ఆయన సారథ్యంలో జిల్లాలో తమ సంఘం ఎంతో బలపడిందని అదేవిధంగా తాము అనేక హక్కులు సాధించుకుంటు ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దాసరి ప్రతాప్,నియోజకవర్గ అధ్యక్షులు సోగాల రవి కుమార్,ప్రధాన కార్యదర్శి పైడిమల్ల చంద్రశేఖర్,పట్టణ కోశాధికారి పట్నం చక్రధర్,వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల గోపాల్,మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల గోపి,దాసరి శివ,మంచిర్యాల జిల్లా కార్యదర్శి ఎరుకల నర్సింగ్,బెల్లంపల్లి పట్టణ యూత్ అధ్యక్షులు కట్టా రాం కుమార్,బెల్లంపల్లి పట్టణ గౌరవ అధ్యక్షులు పాముల రాజలింగు,పట్టణ ఉపాధ్యక్షులు భూపెల్లి శ్రీధర్,కార్యదర్శి ముల్కల రాజేష్,బట్టల రమేష్,సభ్యులు అంగూరి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎం జిల్లా మహాసభలు విజయవంతం చేయండి

బెల్లంపల్లి సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్) : మంచిర్యాల జిల్లా పోరాటాల గడ్డ మందమర్రి పట్టణంలో ఈ నెల 29,30తేదీలలో జరిగే సిపిఎం సభలను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి పిలుపునిచ్చారు. సోమవారం మందమర్రి పట్టణంలో సిపిఎం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ మహాసభలలో గత 3సంవత్సరాలుగా పార్టీ చేసిన పోరాటాలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చేసిన పోరాటాలు చర్చించి భవిష్యత్తు కార్యక్రమాలు రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు. బిజెపి మోడీ ప్రభుత్వం శ్రావణపల్లి బొగ్గును వేలం పాటలో పెట్టి ప్రైవేట్ కార్పొరేట్ సంస్థల కట్టబెట్టాలని నిర్ణయం చేసిన సమయంలో వ్యతిరేకిస్తు సింగరేణి సంస్థకే బొగ్గు బ్లాక్ ను ఇవ్వాలని సిపిఎం ఆధ్వర్యంలో సింగరేణి పరిరక్షణ బస్సు యాత్రను నిర్వహించిందని,మందమర్రి తోళ్ల పరిశ్రమలు తెరిపించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని తమ్మినేని వీరభద్రం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తోళ్ల పరిశ్రమను పరిశీలించారని, జిల్లాలో విషజ్వరాలతో అల్లాడిపోతున్న ప్రజలను కాపాడాలని గ్రామ,మండల,పట్టణ స్థాయిలో పర్యటనలు చేసి జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. దళితులపై కుల వివక్షత పేరుతో జరుగుతున్న దాడులను




ఖండిస్తు పార్టీ దళితులకు అండగా నిలబడిందని,దండేపల్లి మండలం కోయపోచగూడెం ఆదివాసుల సాగుభూముల పోరాటం,చెన్నూరు ప్రాంత పేద ప్రజలకు ఇంటి స్థలాల సాధనకై పోరాటాలు,పోడు సాగు భూములకు హక్కు పత్రాలు,ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఆశా,అంగన్వాడి,మధ్యాహ్న భోజనం,కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ కార్మికులను,సింగరేణి కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేసి,కనీస వేతనాలు,ఉద్యోగ భద్రత కల్పించాలని,లాభాల్లో వాటా ఇవ్వాలని జరిగిన పోరాటాలకు సీపీఎం అండగా నిలిచిందని అన్నారు. చెరువులను ఆక్రమించిన వారిని,భూ కబ్జాదారులను,అవినీతి అధికారులను, అక్రమాలకు అండగా నిలిచిన ప్రజా ప్రతినిధులను వదిలేసి హైడ్రా పేరుతో పేద,మధ్యతరగతి ప్రజలపై దాడి చేస్తుందని,రాబోయే కాలంలో సిపిఎం ప్రజల తరుపున చేసే పోరాట కార్యక్రమాలను రూపొందించుకుని బడుగు బలహీన వర్గాల పక్షాన పోరాటాలు కొనసాగిస్తుందని తెలిపారు. సిపిఎం మంచిర్యాల జిల్లా కమిటీ సభ్యులు దూలం శ్రీనివాస్,పట్టణ నాయకులు మరుపాక తిరుపతి,దూలం అంజలి,సిహెచ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల కొరకు అర్హత గల వారు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్) : భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎం.ఎల్.సి. ఎన్నికల నిర్వహణ కొరకు కార్యచరణ ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని, అర్హత గల వారు తమ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎం.ఎల్.సి. ఎన్నికలకు సంబంధించి కార్యచరణ విడుదల చేయడం జరిగిందని తెలిపారు. అర్హత గల వారు పట్టభద్రులు ఎం.ఎల్.సి. కొరకు ఫారం-18, ఉపాధ్యాయుల ఎం.ఎల్.సి. కొరకు ఫారం-19 ద్వారా వివరాలు నమోదు చేసుకోవాలని, అక్టోబర్ 16వ తేదీన మొదటి రిపబ్లికేషన్, 25వ తేదీన రెండవ రిపబ్లికేషన్ చేయడం జరుగుతుందని, నవంబర్ 6వ తేదీన నమోదు చేసుకునేందుకు ఆఖరి తేదీగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. నవంబర్ 20వ తేదీన నమోదు అయిన దరఖాస్తులను పరిశీలించి ముసాయిదా జాబితా సిద్ధం చేసి 23న ప్రచురించడం జరుగుతుందని, 23 నుండి డిసెంబర్ 9వ తేదీ వరకు ముసాయిదా జాబితాపై ఫిర్యాదులు, అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని, డిసెంబర్ 25వ తేదీన ఫిర్యాదులు, అభ్యంతరాలను పరిష్కరించి సంబంధిత పత్రాలను పరిశీలించి 30వ తేదీన తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. మెదక్-నిజామాబాద్- ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గాలకు జరుగనున్న పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఎం.ఎల్.సి. ఎన్నికలలో అర్హత గల ప్రతి ఒక్కరు తమ వివరాలు నమోదు చేసుకొని ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. వివరాల కొరకు, దరఖాస్తు చేసుకునేందుకు ఆన్లైన్ / తహశిల్దార్ కార్యాలయంలో సంప్రదించవచ్చని తెలిపారు.

# బతుకమ్మ సంబురాలను జయప్రదం చేయండి



వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్) : గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హనుమకొండ 56వ డివిజన్ గోపాలపురం ఎస్ ఆర్ పాఠశాల మైదానంలో అక్టోబర్ 2 బుధవారం సాయంత్రం 5 గంటలకు నేను సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 6 సంవత్సరాలుగా అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్, టి పి సి సి గీతా సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ ఒక ప్రకటనలు తెలిపారు. గోపాలపురం లోని అన్ని కాలనీల మహిళా మణులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, హనుమకొండ జిల్లా అధ్యక్షులు, పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు.

## మహిళలకు చట్టాల పైన అవగాహన సదస్సు



ఆసిఫాబాద్ సెప్టెంబర్ 30:(నినాదం న్యూస్) : కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి.శ్రీనివాస్ రావు,ఆదేశాల మేరకు . ప్రభాకర్ రావు అడిషనల్ ఎస్పీపర్యవేక్షణలో ఆసిఫాబాద్ డివిజన్ పరిధిలో టి ఎస్ డబ్లయు ఆర్ జె సీ కళాశాల, ఆసిఫాబాద్ లో షీ టీం ఆధ్వర్యంలోసోమవారం రోజున అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీటీం ఇంచార్జి సునీత గారు మాట్లాడుతూ, మహిళలపై హింస , ఈవ్టీజింగ్ , సైబర్ క్రైమ్ లకు ఎవరైనా గురి అయినట్లయితే వెంటనే షీటీం ను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల అయినా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని వినియోగాలలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పించడం కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని, అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని పేర్కొన్నారు. షీ టీం ఆసిఫాబాద ఫోన్ సంబర్ 8712670564 కు సంప్రదించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సంధ్యారాణి ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు షీ టీం సభ్యులు శ్రీలత లు పాల్గొన్నారు.

## దేశాలలో పని చేయుట కొరకు ఉపాధి అవకాశం

### జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం. రజని కిరణ్

మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్) : తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్పవర్ కంపెనీ లిమిటెడ్ (టి.ఓ.ఎం.సి.ఓ.ఎం.), తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ క్రింద రిజిస్టర్ రిక్రూట్మెంట్ ఏజెన్సీ ద్వారా నైపుణ్యం కలిగిన, సెమీ స్కిల్డ్ కార్మికులకు విదేశీలలో ఉపాధి అవకాశం కల్పించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.రజని కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. టి.ఓ.ఎం.సి.ఓ.ఎం. గల్ఫ్ దేశాలతో పాటు ఆస్ట్రేలియా, కెనడా, జర్మనీ, హంగేరి, జపాన్, పోలాండ్, రొమేనియా, యు.కె. యు.ఎ. ఈ., సౌది వంటి వివిధ దేశాలలో ప్రభుత్వ, ప్రైవేట్ నమోదిత ఏజెన్సీలతో భాగస్వామ్యాన్ని కుదుర్చుకుందని, యు.ఎ.ఈ. లో బైక్ రైడర్స్ (డెలివరీ బాయ్స్) కు అధిక డిమాండ్ ఉందని, అభ్యర్థులు ప్రభుత్వంచే జారీ చేయబడి కనీసం 3 సం!లు పూర్తి అయిన ద్విచక్ర వాహన డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి 21-40 సం!ల మధ్య వయస్సు ఉండాలని తెలిపారు. ఆకర్షణీయమైన జీతం ప్యాకేజీతో, సురక్షితమైన, చట్టబద్ధమైన వలస మార్గాల ద్వారా రిక్రూట్మెంట్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు తమ నవీకరించిన రెస్యూమ్ను tomcom.resume@gmail. com ఈ-మెయిల్ చేయాలని, ఇతర వివరాల కొరకు ఆన్లైన్లో www.tom-com.telangana.gov.in వెబ్సైట్లో సంప్రదించవచ్చని, 9440051285, 9440048500, 9701040062, 9440051452 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి.. ఒకరికి గాయాలు








**చౌటుప్పల్,సెప్టెంబరు 30(నినాదం న్యూస్):** చౌటుప్పల్ మండలం దండమల్కాపురం జాతీయ రహదారి పై శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతి చెందగా, ఒకరు గాయపడినట్లు సీఐ మన్మధ కుమార్ తెలిపారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన రాజ్ కుమార్ సింగు(39), బాసుల బగుడి(21), మనీష్ కుమార్ వర్మలు దండు మల్కాపురంలో క్రషర్ పరిశ్రమలో పనిచేస్తున్నారు. రాజు కిషోర్ సింగ్‌కు జ్వరం రావడంతో బైక్ పై చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్నారు. దండు మల్కాపురం సమీపంలో గుర్తుతెలియని వాహనం వెనక నుండి ఢీకొట్టింది .ఈ సంఘటనలో రాజ్ కుమార్ సింగ్ బస్సుల బగడ మృతి చెందారు. తీవ్రంగా గాయపడ్డ మనిషి కుమార్‌ను హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలకు స్థానిక ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ మన్మధ కుమార్ తెలిపారు.

# నిత్యవసర సరుకుల పంపిణీ




**చౌటుప్పల్,సెప్టెంబరు 30(నినాదం న్యూస్):** కండరాల క్షీణత వ్యాధి అవగాహన మాసం సెప్టెంబర్ పురస్కరించుకొని సివియర్ డిసబలిటీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కండరాల క్షిణిత బాధితులకు చౌటుప్పల్ ఏసీపి పి మధుసూదన్ రెడ్డి సమకూర్చిన నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. బాధితులకు ఒక్కొక్కరికి ఆరుగురికి 2000 రూపాయల విలువైన నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు బాలకృష్ణ కత్తుల, పోలీస్ బృందం తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు

# అమలయ్యేది ఎప్పుడు?



**చౌటుప్పల్,సెప్టెంబరు30 (నినాదంన్యూస్):** కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు గ్యారెంటీలు అమలు కావడం లేదని సీపీఎం మండల కమిటీ సభ్యులు చింతల సుదర్శన్ అన్నారు. సోమవారం ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీల మీద ఎలాంటి దృష్టి పెట్టడం లేదని అన్నారు. పేద మధ్యతరగతి కుటుంబాలకు ఆశ మిగిలించారు తప్ప గ్యారెంటీలు అమలయ్యే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి హైడ్రా మీదున్న దృష్టి ప్రజల మీద లేదన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం గ్యారెంటీలు అమలు చేయాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని డిమాండ్ చేశారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించాలి : ఎమ్మెల్యే సామేల్



**తుంగతుర్తి,సెప్టెంబర్ 30(నినాదం న్యూస్):** రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించాలని తుంగతుర్తి శాసనసభ్యులు మండల సామెల్ అన్నారు.సోమవారం నాగారం మండల కేంద్రంలో ఆగ్రో ఫెడ్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్స్ షాపును ప్రారంభించి మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయమని ఆయన అన్నారు.ఈ సీజన్ నుండి రైతులు పండించిన సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.జనవరి ఒకటో తారీకు నుండి రేషన్ షాపుల ద్వారా ప్రజలకు సన్న బియ్యం అందజేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారని అన్నారు.రైతులు వరి పత్తితో పాటు చిరు ధాన్యాల వైపు మొగ్గు చూపాలని సూచించారు.రైతు రుణమాఫీ కింద నాగారం మండల పరిధిలో 45 కోట్ల 69 లక్షల పై చిలుకు రుణమాఫీ చేయడం గర్వించదగ్గ విషయమని అన్నారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ముఖ్యమంత్రి ఫోటో పెట్టాలని ఆదేశించారు.నకిలీ విత్తనాలు అమ్మి రైతులని మోసం చేయవద్దని కోరారు.నాఫెడ్ సంస్థల ద్వారా అందే ప్రయోజనాలను రైతులకు తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బ్రహ్మయ్య,ఎంపీడీవో ధారా శ్రీనివాస్,ఏవో కృష్ణ కాంత్,ఏపిఎం శోభారాణి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆకుల బుచ్చిబాబు,కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్ నాగరం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తోడుసు లింగయ్య,యూత్ అధ్యక్షుడు ఎల్మకంటి సోమయ్య,పిఎసిఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకట భిక్షం,అనంతుల వెంకటయ్య,కడారి సోమయ్య సైదులు నా ఫెడ్ సంస్థ సీఈవో మల్లేష్,చైర్మన్ కోడి కంటి సంధ్య వైస్ చైర్మన్ కుంభం లింగయ్య డైరెక్టర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం పరిమళించిన వేళ



**కోదాడ(మునగాల) సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్):** ఇటీవల గణపవరం గ్రామానికి చెందిన తల్లిదండ్రులు లేని రజక కులానికి చెందిన పగిళ్ల మహేశ్వరి మునగాల మోడల్ స్కూల్లో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతూ అనారోగ్యంతో మృతి చెందింది .మహేశ్వరిది చాలా నిరుపేద కుటుంబం తమ్ముడు గణపవరం హైస్కూల్లో చదువుతున్నాడు నాయనమ్మ వయోభారంతో ఉండడంతో పగిళ్ల సాయి భార్గవ్ జీవితం ప్రశ్నార్థకంగా మారింది. ఇట్టి విషయాన్ని తెలుసుకుని గణపవరం గ్రామానికి చెందిన జమ్మూ కాశ్మీర్ లోని పాకిస్తాన్ బోర్డర్ ఉరి సెక్టార్ లో పనిచేస్తున్న ఆర్మీ జవాన్ అమరబోయిన లింగరాజు యాదవ్ ఆ కుటుంబాన్ని పరామర్శించి మండల బిజెపి అధ్యక్షుడు భద్రం రాజ్ కృష్ణ ప్రసాద్ బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ చేతుల మీదుగా సోమవారం నాడు ఆ కుటుంబానికి 5000 రూపాయలు అందజేసారు. ఆ పాప కుటుంబానికి 1,35,000 బియ్యం సమకూరాయని దాతల పేర్లను ప్రకటించి ఆ డబ్బులను గ్రామ పెద్దల సమక్షంలో ఆ కుటుంబం పేరిట ఫిక్స్ లు డిపాజిట్ చేస్తామన్నారు సహకరించిన దాతలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు ఆ కుటుంబనికి సహాయం అందించే విషయంలో పాత్రికేయ మిత్రులు వివిధ కథనాలు ప్రచురించడం ద్వారా ఇంతటి సహాయం అందిందని వారికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలి

**హైదరాబాద్, సెప్టెంబరు 30:** రాష్ట్రంలో వున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమ వారం సమగ్ర శిక్ష అభియాన, మున్సిపాలిటీ, అంగన్వాడీ, జూనియర్ లెక్చరర్లతో కలసి కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సమగ్ర శిక్ష అభియాన అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు మురళీమోహన రాజు మాట్లాడుతూ.. తమ శాఖ ఉద్యోగులకు యాక్సిడెంట్ జరిగినా మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడంలేదని అవేధన వ్యక్తం చేశారు. తమపై రాజకీయ కక్ష సాధింపులు, వేధింపులు ఎక్కువ య్యాయన్నా రు. హెఅర్ పాలసీ అమలు చేయాలన్నారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

**ముదివీడు నిర్వాసితులకు పరిహారం చెల్లించండి...**

నష్టపరిహారం చెల్లించి ముదివీడు రిజర్వాయర్ నిర్వాసితులను అదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండు మండలాలలో 780 ఎకరాల భూములకుగాను 108 కోట్లు నష్టపరిహారం చెల్లిస్తామన్న ప్రకటన అమలుకు నోచుకోలేదని అవేదన వ్యక్తం చేశారు. ప్రతి రైతు కుటుంబానికి 5 సెంట్లు స్థలంతోపాటు ఇళ్లు నిర్మించుకునేందుకు రూ.25 లక్షలు,. భూమి లేని రైతులకు 5 లక్షలు, భూములు కోల్పుయిన వారికి ప్రత్యామ్నాయంగా భూములు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

**మార్కెట్ యార్డులలో అక్రమాలపై చర్యలు తీసుకోవాలి**

కలికిరి వ్యవసాయ మార్కెట్ యార్డులో అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటేష్, రైతు సంఘం నాయకులు వంగిమళ్ల రంగారెడ్డి కలెక్టర్‌కు వినతిపత్రం ఆందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మార్కెట్ యార్డులలో పని చేస్తున్న అధికారులకు 15 ఏళ్లుగా స్థానచలనం లేకపోవడంతో అవినీతి, అక్రమా లకు పాల్పడుతున్నారని వివరించారు.

**హామీలు నిలబెట్టుకోవాలి..**

ఎన్నికల సందర్భంగా కూటమి నేతలు ఇచ్చిన హామీలను నిలబెట్టుకో వాలని గ్రామ వలంటీర్లుఆందోళన చేశారు. తాము అ?ధికారంలోని వస్తే వేతనం 10 వేలకు పెంచడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పిస్తా మని చెప్పారని, ప్రభుత్వం ఏర్పడి వందరోజులు కావస్తున్నా ఇప్పటి వరకు ఉద్యోగం, జీతం లేకపోవడంతో వీధిన పడ్డామన్నారు.